## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా..





# PCW
తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## నేను ఎక్కడికి పారిపోలే.. హైదరాబాద్‌లోనే డెన్‌లో ఉన్నా





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 338 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- సోమవారం 02 డిసెంబర్ 2024


# జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న సమగ్ర సర్వే

- ప్రజాప్రతినిధుల ఇండ్లలోనూ సమగ్ర సర్వే
- ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం
- జిల్లా కలెక్టర్ సర్వే పై ప్రతి రోజూ పర్యవేక్షణ
- ఇప్పటివరకు 3,34,227 కుటుంబాల్లో పూర్తయిన సర్వే
- కరీంనగర్ కార్పొరేషన్, పట్టణ ప్రాంతాల్లో 1,21,320 కుటుంబాలు, గ్రామీణ ప్రాంతాల్లో రెండు లక్షల 12,957 కుటుంబాలలో పూర్తి అయిన సర్వే
- సర్వే వివరాలను వెల్లడించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నివాసంలో సర్వే చేస్తున్న సిబ్బంది

**కరీంనగర్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర, సామజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న దని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా ప్రతిని ధులు, అధికారులు సమన్వయము తో సమగ్ర సర్వే విజయ వంతంగా కొనసాగేందుకు సంపూర్ణ సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధుల ఇండ్లల్లోనూ సమగ్ర సర్వే చేపట్టామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతి



ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో సర్వే చేస్తున్న సిబ్బంది

రోజు ఈ సర్వే పై పర్యవేక్షస్తున్నారని తెలిపారు.మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారని తెలిపారు. దాదాపు ఇరవై రోజులకు పైగా అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రతిపదికన ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని, ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని, అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు.కరీంనగర్ జిల్లాలో 2864 మంది ఎన్యుమరేటర్లు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈ సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 3,34,227 కుటుంబాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఇప్పటివరకు కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు కొత్తపల్లి, హుజురాబాద్ చొప్పదండి, జమ్మికుంట పట్టణాల్లో 1,21,320 కుటుంబాల్లో సర్వే చేశారని తెలిపారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాల్లో 15 మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో 2,12,957 కుటుంబాల్లో సర్వే పూర్తి అయిందని వెల్లడించారు. ఈ సర్వేలో 287 పర్యవేక్షకులు, 20 మంది స్పెషల్ ఆఫీసర్లు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారని తెలిపారు.గ్రామాలు, వార్డుల్లో సేకరించిన సర్వే వివరాలను నమోదు చేసేందుకు మున్సిపల్ కార్యాలయాలు, మండల కేంద్రాల్లోని తహసీల్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వేకు సంబంధించిన వివరాలన్నీ నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. సర్వే చేసిన సిబ్బందిని సైతం ఆన్లైన్ ప్రక్రియ లో భాగస్వా ములను చేస్తున్నామని తెలిపారు.సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను పారదర్శకత తోపాటు గోప్యతతో నమోదు చేస్తున్నా మని అన్నారు .జిల్లా యంత్రాంగం అంతా ఈ సర్వే ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరా లను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. ఆన్లైన్







జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ నివాసలలో సర్వే చేసిన సిబ్బంది

ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రభుత్వానికి సర్వే నివేదిక సమర్పిస్తామని అడిషనల్ కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.



# తెలంగాణలో మూడు రోజులు వానలు..

- హెచ్చరించిన ఐఎండీ

**హైదరాబాద్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. హిందు మహాసముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను నేపథ్యంలో తమిళనాడుతో పాటు ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోనూ వర్షాలుపడుతాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తాయని అంచనా వచేసింది. సోమవారం నుంచి మంగళవారం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జిల్లాల్లో వానలుపడే అవకాశాలున్నాయని చెప్పింది. అలాగే ఈ నెల 4 వరకు తేలికపాటి జల్లులు పడే సూచనలున్నాయని పేర్కొంది.

# ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్..

- ఏడుగురు మావోయిస్టులు మృతి



**ములుగు,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌పై పోలీసులు అధికారిక ప్రకటన చేయలేదు.కాగా, మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కురుసం మంగు అలియాస్ భద్రు అలి యాస్ పాపన్న (35)తోపాటు అతని దళ సభ్యులు మృతి చెందారు. మృతిచెందినవారిలో ఏటూరునాగారం మహదే శ్‌పూర్ కార్యదర్శి ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు (43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్ (23) ఉన్నారు. ఘటనా స్థలంలో రెండు ఏకే 47 రైఫిల్స్, పెద్ద మొత్తం ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. 14 ఏండ్ల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద ఎన్‌కౌంటర్ కావడం విశేషం.






# సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తాం: రేవంత్

**హైదరాబాద్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతు భరోసాను కొనసాగిస్తామని ,. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వారి ఖాతాలలో వేస్తామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ,ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు.వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పుల మయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు.ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తు ందన్నారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం సవాల్ విసిరారు.తెలంగాణను అప్పుల్లో ముంచారు.రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

వివరాలు 2లో

## డిసెంబర్ 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

**హైదరాబాద్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):**ఈ నెల 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉన్నది. అయితే ఈ సమావేశాల్లో.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అటకెక్కించడంపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని



ఎండగట్టాలని నిర్ణయించింది.రైతు భరోసా విధివిధానాలపై అసెంబ్లీలో చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఉదయం ఒక ప్రకటన చేశారు. కులగణన వివరాలపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలన తనకు సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామని ప్రకటించారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం !

**హైదరాబాద్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):**టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమితులైన బుర్రా వెంకటేశం ఆదివారం ముఖ్యమంత్రితో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తనపై నమ్మకముంచి ప్రతిష్టాత్మకమైన తెలంగాణ



పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా ఎంపిక చేసిన సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ నియామకాలు, ప్రభుత్వం గతంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు సంబంధించి బుర్రాకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## ఇక ప్రభుత్వ అధికారులను బెదిరిస్తే క్రిమినల్ కేసులు...

**హైదరాబాద్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ అధికారులను బెదిరించినా, దాడులు చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉన్న సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. లగచర్ల, దిలావర్‌పూర్ ఘటనలతో పాటు సిరిసిల్ల కలెక్టర్‌పై కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆఫీసర్లపై దాడి చేసినా, బెదిరించినా రెండేళ్ల పాటు జైలుశిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది.

## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా..



**హైదరాబాద్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ కవిత ఆయన భార్య పద్మావతి, కుమారుడు రాహుల్‌ను కలిశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.గతంలో తమ కూమార్తె ప్రియాంక వైద్య విద్య అభ్యసించడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం చేసిన విషయాన్ని గుర్తు చేసిన పద్మావతి చేసుకొని.. కృతజ్ఞతలు తెలిపారు. ఇదే తరహాలో భవిష్యత్తులోనూ బీఆర్ఎస్ పోలీస్ కిష్టయ్య కుటుంబానికి దన్నుగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబాలను కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కవిత వెంట టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ తనోబా ఉన్నారు.

## నేను ఎక్కడికి పారిపోలే.. హైదరాబాద్‌లోనే డెన్‌లో ఉన్నా

- పోలీసులు ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చా
- నా సమాధానంపై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తా
- అరెస్ట్ చేస్తారన్న సమాచారంతోనే
- హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశా
- మరోసారి రామ్‌గోపాల్ వర్మ స్పందన



**హైదరాబాద్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏపీలో వివిధ చోట్ల తనపై నమోదైన కేసులపై ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మరోసారి స్పందించారు. ఆదివారం ఆయన ఓ మీడియా చానల్‌తో మాట్లాడుతూ తనపై ఐదు కేసులు పెట్టడం వెనక కుట్ర ఉందని ఆరోపించారు. తన ట్వీట్ల వెనక రాజకీయ దురుద్దేశం లేదని, కేవలం ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకే ట్వీట్లు పెట్టానన్నారు. తాను పోలీసులకు భయపడి ఎక్కడికి పారిపోలేదని, హైదరాబా ద్‌లోని డెన్‌లోనే ఉన్నానన్న రామ్‌గోపాల్‌వర్మ, అరెస్ట్ చేస్తారన్న సమాచారంతోనే హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశానని వెల్లడించారు.పోలీసులు ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చానని, తన సమాధానంపై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. కాగా, ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను కించపరిచేలా సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారన్న అభియోగాలపై రామ్‌గోపాల్‌వర్మపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. టిడిపి నేతల ఫిర్యాదు మేరకు వివిధ స్టేషన్లలో రామ్‌గోపాల్‌వర్మపై పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు.ఇందులో భాగంగానే విచారణకు హాజరు కావాలని ఒంగోలు పోలీసులు రామ్‌గోపాల్ వర్మకి రెండు సార్లు నోటీసులు పంపారు. వ్యక్తిగత కారణాల వల్ల పోలీసుల విచారణకు రెండుసార్లు రామ్‌గోపాల్‌వర్మ డుమ్మా కొట్టారు. దీంతో రామ్‌గోపాల్‌వర్మను అదుపులోకి తీసుకునేందుకు ఎపి పోలీసులు నేరుగా హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వచ్చారు. ఆ సమయంలో రామ్‌గోపాల్ వర్మ ఇంట్లో లేకపోకపోవడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూసి చేసేదేమి లేక పోలీసులు వెనుదిరిగారు.

# దేవుళ్ళకు రహదారులు కావాలా!: ఏపూరి గిరి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆక్టోబర్ 1,(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏపూరి గిరి ఆధ్వర్యంలో రహదారులపై ఆటంకాలుప్రత్యామ్నాయలు అనే అంశం పై కమలానగర్ రౌండ్ బిల్డింగ్ దగ్గర లైన్స్ క్లబ్ హాలులో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సహకారంతో సదస్సు జరిగింది,తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏపూరి గిరీష్ అధ్యక్షత వహించాగా ముఖ్య అతిథులుగా గంజి ఈశ్వర లింగం వ్యవస్థాపకులు అమ్మ నేత్ర, అవయవదానం శరీర దానాల ట్రస్ట్ అధ్యక్షులు, స్కైలాబ్ బాబు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి, టి రమేష్ విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు, జ్యోతి ప్రముఖ రచయిత, కర్రె మల్లేశం సైంటిస్టు, వై సౌమ్య పాల్గొన్నారు. అధ్యక్షులు గిరీష్ మాట్లాడుతు తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ఆశయాలు లక్ష్యాలు మరియు ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరంగా చెప్పారు,గంజి ఈశ్వర్ లింగం మాట్లాడుతు రహదారులపై వివిధ మత చిహ్నాలు అడ్డంగా ఉండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం అక్కడి నుంచి తరలించాలని స్కైలాబ్ బాబు మాట్లాతు మాట్లాడుతు నేటి సమాజంలో మానవత్వం కన్నా మతాలే మిన్నగా కొంతమంది పరిగణిస్తూ వీరంగం చేస్తున్నారని అన్నారు. మతం వ్యక్తిగతం ఉన్నంతవరకు ఎటువంటి సమస్యలు రాలేదని, దేవుడిని రోడ్డుమీదికి తీసుకొచ్చిన తర్వాతనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చినట్లయితే మానవత్వం పెంపొందింపజేసి రహదారులకు అడ్డంగా ఉన్న చిహ్నాలన్నింటిని తొలగించవచ్చునని చెప్పారు. కర్రె మల్లేష్ మాట్లాడుతు ఇటువంటి కార్యక్రమం ప్రజల చైతన్యం ద్వారానే పరిష్కరించగలమని అన్నారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ మాట్లాడుతు రహదారులకు అడ్డంగా కొన్నింటిని ఉద్దేశ పూర్వకముగా కొందరు పెడుతున్నారని, చాలావరకు రహదారులు వెడల్పు చేసే సందర్భంగా అవి ఉంటున్నాయని మిగిలిన కట్టడాలను తీసివేస్తున్నారు గాని, ఇటువంటి కట్టడాలు తీయడం లేదని అది సరికాదని అన్నారు. పాలకులు ప్రజలను చైతన్య పరిచి నిర్వాహకులతో మాట్లాడి, ప్రజావసరాల కోసం అటువంటి ఆటంకాలను తొలగించాలని కోరారు. ప్రముఖ రచయిత జ్యోతి మాట్లాడుతు ఈ విషయం మతపరమైనది కాదని, అలాగే నాస్తిక, ఆస్థిక వాదానికి సంబంధం కాదని అన్నారు. ప్రజలను చైతన్య పరచడానికి అందరు ముందుకు రావాలని చెప్పారు, చైతన్య పరచడం కోసం మేము విస్తృతంగా తీసుకెళ్తామని చెప్పారు. వై సౌమ్య, శ్రీమన్నారాయణ, కోమటి రవి, మన్నే ప్రశాంత్, ఏ ఆర్ వి ప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

# సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తాం: రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు.ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. 2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.రైతు భరోసాను కొనసాగిస్తాం..''రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం.అని చెప్పారు రేవంత్.

# ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం ...పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

**పెద్దపల్లి,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు.డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100 శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని ఆదేశించారు.సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా



అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు.సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లతో 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు.కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

**సన్నాలకు బోనస్ తో రైతుల్లో ఆనందం: మంత్రి శ్రీధర్ బాబు** సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలన్నారు.చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలన్నారు.

**నాణ్యమైన భోజనం అందేల చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో కలెక్టర్ల తో పాటు ఉన్నతాధికారులు సందర్శించి నాణ్యమైన భోజనం అందేలా చూడాలి. మెస్ చార్జీలను గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని, రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్నను, కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హీరో శ్రీకాంత్

**కరీంనగర్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ ఆదివారం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని, కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ తొలిసారి వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నానని ఆయన తెలిపారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ లో తన కుమారుడు రోషన్ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలిపారు.



# పోలీస్ కృష్ణయ్య జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి

**● అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ కృష్ణయ్యకు ఘనంగా నివాళు లర్పించిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బయ్యా స్వామి,పులి రజనీకాంత్ ● ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె బోయిన అశోక్**

**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య జయంతి వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు. హనుమకొండలోని ఆదాలత్ లో గల అమరవీరుల స్తూపం వద్ద వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్ష,కార్యదర్శులు బయ్య స్వామి, పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, పోలీస్ కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ.. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు చేస్తున్నటు వంటి ఉద్యమాన్ని చూసి, చల్లించిపోయి,తనంతట తానే కాల్చుకొని తొలి అమరుడయ్యాడని, అలాంటి మా ముదిరాజ్ ముద్దుబిడ్డ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అప్పుడే తన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.ముదిరాజు మహాసభ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ కృష్ణయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ట్యాంక్ పందు పైన పోలీస్ కృష్ణయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బుస్సా మల్లేశం, చొప్పరి సోమయ్య,ఎన్నారై రాజకుమార్,దువ్వా నవీన్, చుంచు కృష్ణ, పిట్టల రమేష్, భయ్యా శోభన్, ఇప్ప సాంబమూర్తి, కోరబోయిన రవి,పులి విక్రం,ప్రభాకర్, రోగుల సతీష్,పుట్ట మహేందర్, సంగారబోయిన ఉమేష్, వాసు, రాజు,శేఖర్, శివ, దేవేందర్, హరికృష్ణ, అశోక్,గోపి,అనురాధ, మహేందర్, విజేందర్, నరేష్, కనకరాజు, రమేష్, చంద్ర, మధుసూదన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 2కె రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య







**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహించే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు భాగంగా ఆదివారం జె ఎన్ ఎస్ స్టేడియం లో 2కె రన్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తో కలిసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏడాది ప్రజా పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించేందుకు ఈ విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి కీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాలు అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ తొమ్మిది రోజులు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఆదివారం 2కె రన్ ప్రారంభించడం ద్వారా క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా తొమ్మిదిలో రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలన్నారు.డి.ఎస్.డి.ఓ. అశోక్, డి.బ్ల్యూ.ఓ. జయంతి క్రీడాధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ విద్యాసంస్థలు నిర్వహించిన సాట్ క్యూ(ఎస్ ఆర్ అకాడమీ టాలెంట్ క్వెస్ట్)టాలెంట్ టెస్ట్‌కి విశేష స్పందన

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ వడ్డేపల్లి లోని ఎడ్యూ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన సాట్ క్యూ టెస్టుకి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు వారి ప్రతిభా నుసారంగా ఫీజులో రాయితీ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదా రెడ్డి మాట్లాడుతూ.. ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో ఎదగాలి అంటే మంచి విద్య అవసరం అని, విద్య తో ఉన్నత అవకాశాలు పొందడమే కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడు తుందన్నారు. భారత దేశ విద్యా యువకులు ఈ రోజు ప్రపంచానికి మార్గదర్శకులు అవుతున్నారని చెప్పారు. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే విద్య ఒక ఆయుధం కావాలని, అందులో ఇంటర్మీడియట్ విద్యా చాలా కీలకం అని, జీవితాన్ని మలుపు తిప్పేది ఇంటర్మీడియట్ విద్యనే అన్నారు. ఈ టెస్ట్ లో చాలా మంది విద్యార్థులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఎస్ ఆర్ విద్యార్థులు ఐఐటీ, నిట్ లో ప్రతి సంవత్సరం వేల మంది విద్యార్థులు అడ్మిషన్ పొందడం జరుగుతున్నదని, మంచి పటిష్టమైన ప్రణాళికలు అనుభవం గల అధ్యాపకుల బృందం నిరంతర పర్యవేక్షణ, మంచి సౌకర్యవంతమైన భవనాలు ఈ అద్భుతమైన ఫలితాలకి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, సీఈఓ, జోనల్ ఇంచార్జ్ లు, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ పాల్గొన్నారు.




# కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ - 2024 పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి








**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పదవి డివిజన్ జక్రియ ఫంక్షన్ హాల్ లో 2వ నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ – 2024 ను ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్ మనిషియొక్క ఆరోగ్య పరిస్థితికి చాలా మెరుగైన క్రీడా స్వీయసంరక్షణలో మార్షల్ ఆర్ట్స్ (కరాటే,కుంగ్ ఫు)చాలా దోహదపడుతాయని, యవ్వన దశలో నుంచి మార్షల్ అలవాటు చేసుకోవడం చాలా అవసరం ఉంది.మనిషి సొంతంగా నేర్చుకుని సంపాదించుకునే ఆస్తి మార్షల్ ఆర్ట్స్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో తోట వెంకటేశ్వర్లు 10త్ డివిజన్ కార్పొరేటర్ కుమార్ యాదవ్,డివిజన్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లం రమేష్,హరి సింగ్,డివిజన్ కార్యకర్తలు సతీష్,రాజు,జఫర్ పాషా,టోర్నమెంట్ చైర్మన్ బండారి సంతోష్,డైరెక్టర్ బండారి నరేష్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలసముద్రంలో డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ బాలసముద్రంలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిర్ణత సమయంలో పూర్తి చేయాలనీ ఆదేశించారు. స్థానికంగా పార్క్ అన్యాక్రంతం కాకుండా చూడాలని సంబదించిన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల కోమల కిషన్,మాజీ కార్పొరేటర్ మాధవి రెడ్డి,డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బొంత రజిత సారంగం, డివిజన్ అధ్యక్షులు పల్లపు రమేష్, అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

# ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి

**● ప్రజా పాలన విజయోత్సవ విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి**









**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉన్నతమైన ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని సుబేదారి ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది పాలనపై విద్యార్థిని,విద్యార్థుల చేత నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ఉత్తమ ప్రతి కనభర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎమ్మెల్యే మూమెంటో, శీల్డ్ లను అందించారు.విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా గడిచిన ఏడాది కాలంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు త్రికరణ శుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. వ్యాస రచనలో పూర్వ వరంగల్ చరిత్ర, అభివృద్ధి అంశాలను కూడా పొందుపరాచాలని జిల్లా విద్య శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గడిచిన ఏడాదికాలంలో ప్రజా ప్రభుత్వం వరంగల్ జిల్లాలో చేసిన అభివృద్ధి,గతంలో కంటే మెరుగైన ఫలితాలు రావడం పట్ల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విద్యార్థులకు కూడా అభివృద్ధిలో ఉండే మార్పులు తెలియచేయాలని సూచించారు. మన వరంగల్ కేంద్రంలో ఉన్న సైన్స్ సెంటర్ ను సుమారు రూ. 10 కోట్ల అభివృద్ధి (పునరుద్ధరణ ) చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించి,వైజ్ఞానిక విద్యను అందించడానికి ముందుకు వస్తుందని తెలిపారు. మన ప్రభుత్వం అన్ని రంగాలకు పెద్దపీట వేస్తున్నది కాబట్టి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై టీఎస్ఎస్ కళాకారుల విస్తృత ప్రచారం..




**పరకాల, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన విజయోత్సవ యాత్ర కార్యక్రమం లో భాగంగా ఆదివారం మండలంలోని నర్సపల్లి, నార్లవాయి, నల్లబెల్లిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 సబ్సిడీతో గ్యాస్ సిలిండర్, 2 లక్షల రైతు రుణ మాఫీ, 50 వేల ఉద్యోగాల కల్పన, మహిళలకు వడ్డీలేని రుణాలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు పై పాటలు పాడుతూ చైతన్యం కల్పించారు. మొదటి సంవత్సరంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టి ఎస్ ఎస్ కళాకారులు జూపాక శివ, అంకం రామనాథం, హింగే అరవింద్ కుమార్, కందకట్ల రామకృష్ణ, రామంచ భరత్, మారమూల ఆనందం, గుగులోతు శాలిని, మాటేటి అనిత, జడల హరిత, మేకల విజయ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహా రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట హాసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహా రెడ్డి తల్లి పింగిలి సౌదామిని ఇటీవల మృతిచెం దగా.., ఈ విషయం తెలుసుకుని,మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటనకు అన్ని ఏర్పాట్లుకు రంగం సిద్ధం...





**పెద్దపెల్లి జిల్లా, డిసెంబర్ 01 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లాలో డిసెంబర్ 4న పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ తో కలిసి సన్నాహక సమావేశానికి హాజరైన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...

# కేజీబీవీ ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర బృందం



**టేకుమట్ల, డిసెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ) ఆదివారం రోజున రాష్ట్ర బృందం విశ్వేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ సిబ్బంది, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పౌష్టిక ఆహారం, రోజువారి మెను, స్టాక్ రిజిస్టర్ , కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, టాయిలెట్స్ రన్నింగ్ వాటర్, స్కూల్ క్యాంపస్, ఆహార నిల్వలు, కూరగాయలు, వంట సామాగ్రి, పిల్లలకు వడ్డించే భోజనాన్ని స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలు, హెల్త్ చెకప్, భోజనం విషయాలపై పిల్లలను ఆరాతియాగ బాగున్నాయని చెప్పడం జరిగినది. 10వ తరగతి విద్యార్థులతో వారి యొక్క స్టడీ గురించి కాసేపు ముచ్చటించడం జరిగినది. సిబ్బందికి పలు సూచనలు చేసి ఎప్పుడు ఇలాగే శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజేందర్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజగోపాల్, ఎఫ్ ఏ ఓ మధుసూదన్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న , టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఆత్మీయంగా పరామర్శించిన మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి





**టేకుమట్ల, డిసెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట గ్రామానికి చెందిన దూడపాక శ్రీనివాస్, తాత దూడపాక లింగయ్య, మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన టేకుమట్ల మాజీ సర్పంచ్ మాదారపు శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగ కుమారస్వామి, పొలాల సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంగ ప్రభాకర్, పెరుమండ్ల మొగిలి, ఎల్లబోయిన రాజేందర్, బొల్లు సర్వోత్తమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎండి మొయినుద్దీన్, రాజు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా మేనేని రోహిత్ రావు...



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 0 1 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న "ప్రజాపాలన – ప్రజా విజయోత్సవ" వేడుకల నిర్వహణ నిమిత్తం బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమితులైన మన ప్రియతమ నాయకులు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావుకి హృదయపూర్వక శుభాకాంక్షలు.

## మాదిగలకు ఏ ఆపద వచ్చిన ముందు వరుసలో ఉంటాను: అంబాల చంద్రమౌళి

### - ఎమ్మార్పీఎస్ భూపాల్ పల్లి జిల్లా ఇంచార్జ్



**టేకుమట్ల, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని సోమనపల్లిగ్రామంలో మారపల్లి రాజు తల్లి గారైన మారపల్లి పోచమ్మ అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందడం జరిగింది ఈ అంత్యక్రియల లో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ మాదిగ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లిమల్లేష్ ఎం ఆర్ పి ఎస్.ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ పాల్గొని ప్రగడ సానుభూతిని తెలియజేసినారు.

## డీఎస్సీ-2024 మెరిట్ బాధితురాలికి ఎస్‌జిటి ఉద్యోగం ఇప్పించిన గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి





PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER & MEMBER SECRETARY : DSC-2024
KARIMNAGAR DISTRICT

...

Receipt of the orders should be acknowledged.

H.T. No. : 245352193536

Rank : 16

District Educational Officer
Secretary, DSC-2024
Karimnagar District

To
Sri/Smt./Kum. AMBATI KRANTHI
Copy to the Mandal Educational Officer/ Head Master concerned. Copy forwarded to the DTO./STO Concerned.
Copy to S.F.

**జమ్మికుంట, డిసెంబర్ 01 (పీసీడబ్ల్యూ న్యూస్):** 2024 డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్ (స్పెషల్ ఎడ్యుకేషన్) కు సంబంధించి అర్హత,మెరిట్ ఉండి ఉద్యోగం కోల్పోయిన బాధితురాలికి పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితురాలికి ఎస్జిటి (స్పెషల్ ఎడ్యుకేషన్) ఉద్యోగం ఇప్పించడం జరిగింది.కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన అంబటి క్రాంతి డీఎస్సీ 2024 ఎస్ జి టి (స్పెషల్ ఎడ్యుకేషన్) కు సంబంధించి తయారుచేసిన 1:1 మెరిట్ లిస్టులో అర్హత మరియు మెరిట్ ఉన్న తన పేరు మిస్ కావడంతో ఆశ్చర్యానికి గురి కావడం జరిగింది.అనంతరం తనకు అన్యాయం జరిగిందని గత నవంబర్ 5వ తేదీన పి ఆర్ టి యు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ కి జరిగిన అన్యాయాన్ని గురించి వివరించడం జరిగింది. స్పందించిన పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ వెంటనే పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి కచ్చితంగా అన్యాయాన్ని సవరించాలని, న్యాయం జరిగేలా చూడాలని కోరగా మరుసటి రోజు నవంబర్ 6వ తేదీన అంబటి క్రాంతి మేడం ను తీసుకోని గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఇ.వి. నరసింహారెడ్డినీ మరియు అడిషనల్ డైరెక్టర్ లింగయ్యని కలిసి క్రాంతి మేడంకి జరిగిన అన్యాయాన్ని వారికి వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన అడిషనల్ డైరెక్టర్ లింగయ్య కరీంనగర్ జిల్లా విద్యాశాఖ నుండి వివరాలు తెప్పించుకొని, జరిగిన అన్యాయాన్ని సవరిస్తూ క్రాంతి మేడంకు ప్రభుత్వ ఉద్యోగం ఎస్ జి టి (స్పెషల్ ఎడ్యుకేషన్) ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కరీంనగర్ జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హైదరాబాదు నుండి వచ్చిన ఆదేశాలను అనుసరించి శనివారం క్రాంతి మేడంకికరీంనగర్ జిల్లా రామడుగు ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి (స్పెషల్ ఎడ్యుకేషన్) గా ఉత్తర్వులు ఇవ్వడంతో క్రాంతి మేడం ఉద్యోగంలో చేరడం జరిగింది. నవంబర్ 5వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ ఉద్యోగం లో చేరేంతవరకు పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ అహర్నిశలు కృషి చేయడం జరిగిందని, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి, గోనె శ్రీనివాస్ కి మరియు పిఆర్టియు తెలంగాణ సంఘానికి రుణపడి ఉంటానని అంబడి క్రాంతి పేర్కొన్నారు.

## ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లు

- ప్రతిపక్షాలపై దాడులకే ప్రాముఖ్యత ఇస్తుండ్లు
- చేయూత పేరుతో దగా చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే
- అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత రేవంత్ సర్కార్‌దే
- రేవంత్ సర్కార్ లో గురుకులాల నమ్మకం సన్నగిల్లుతోంది
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, నవంబర్01 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో చేయూత పేరుతో వృద్ధులను మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమరించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లోభాగంగా మహాదేవ్ పూర్ మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించి,అనంతరం మహాదేవ్ పూర్ లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత పేరుతో 4000 రూపాయలు నెలవారి ఫింఛను ఇస్తామని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. నాలుగు వేలు కాదు 2016 లు సక్రమంగా ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే వృద్ధులను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా 420హామీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్‌లో ప్రజలు తిరుగుబాటు చేయడం మూలంగానే ప్రభుత్వం తగ్గిందని ఆయన తెలిపారు.

## నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా ఎడికేషన్ డే వేడుకలు...







**కరీంనగర్, డిసెంబర్ 01 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం ముకర్రం పురాలో గల నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ సైన్స్ ఫెయిర్ కు ముఖ్య అతిథిగా హాజరైన ముక్తి ఏతేమాదుల్ హక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ లాంటి వేదికలు ఎంతగాను తోడ్పడతాయి అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఏదో ఓ రంగంపై ఆసక్తి ఉంటుందని దాని గురించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారిలోని ప్రతిభను గుర్తించాలన్నారు. ప్రతి విషయంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చెప్పిన విషయాలను ఆకలింపు చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డైరెక్టర్ ఫసి ఓద్దీన్ నవాబ్ మాట్లాడుతూ భవిష్యత్తులో సాధించబోయే విజయాలకు సజనాత్మకత నీది తాళం చెవిలాంటిదని ప్రాథమిక దశలోని విద్యార్థులలోని సజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికి తీయాలని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వాక్యానించారని చెప్పారు. 300 కు పైగా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు వచ్చినవారికి ఆకట్టుకున్నాయి.నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ మునగరుద్దిన్, డాక్టర్ బషీర్, హాఫీజ్ వసీముద్దీన్, హబీబుర్రహ్మాన్, అబ్దుల్ జమీన్, కాజా మంజూర్ అలీ, విద్యార్థుల తల్లిదండ్రులు శాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్

- ఇసుక వాడకుండానే కల్వర్టు నిర్మాణాలు..
- పర్యవేక్షణ చెయ్యని ఆర్ అండ్ బి అధికారులు



**బయ్యారం,డిసెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్ అండ్ బి పర్యవేక్షణా లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బయ్యారం మండలంలోని శోక్ల తండా నుండి బయ్యారం మెయిన్ రోడ్డు వరకు బిటి రోడ్డు పనులలో రోడ్డు విస్తరణ లో భాగంగా పెత్తాల గడ్డ నుండి బయ్యారం మధ్యలో నిర్మించే రోడ్డులో కల్వర్టు నిర్మాణ పనులలో గుత్తేదారుడు కాంక్రిట్ పనుల్లో స్టోన్ డస్ట్ తో (ఇసుక వాడకుండా) పనులు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.దీనితో నాణ్యత ప్రమాణాలు పాటించని నిర్మాణాలు చేపట్టారు.నాసిరకం కంకర,(కంకర పొడి)డస్ట్ తో సిమెంట్ మిక్స్ చెసి నాణ్యత లేకుండా కల్వర్టులు నిర్మించారు.ఇలా నిర్మించిన కల్వర్టులకు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చెయ్యకుండా కాంట్రాక్టర్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

## పెద్దపల్లిలో డిసెంబర్ 4న నిరుద్యోగ విజయోత్సవం

- భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి: ఆయిలి ప్రసాద్



**మంథని, నవంబర్01 (పిసిడబ్ల్యూ న్యూస్):**మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ మాట్లాడుతూఈ నెల 4వ తేదీన పెద్దపెల్లి జిల్లా లో జరిగే నిరుద్యోగ విజయోత్సవ సభ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రానున్న తరుణంలో బహిరంగ సభకు జనాలను తండోపతండాలుగా తరలించి మీటింగ్ ను విజయవంతం చేయాలని నాయకులు అన్నారు. మనందరి మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు గ్రామ గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో రైతులను, యూత్ కాంగ్రెస్, మహిళా సోదరిమణులు, అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ భూపతికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శ...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ఎంపీ గొట్టే భూపతిని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కొన్ని రోజుల క్రితం మాజీ ఎంపీ గొట్టే భూపతి భార్య అనారోగ్యం తో చనిపోయినారు, కావున ఈ రోజు నగరంలోని మంకమ్మతోటలో వారి గ్రూహానికి వెళ్లి ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పరామర్శించి తన ఆరోగ్యం గురించి కుడా తెల్సుకొని వారి భార్య ఫోటోకు పూలు వేసి సంతాపం తెలిపారు, 30 నిమిషాలు సేపు భూపతితో ముచటించారు, ఎమ్మెల్సీతో మాజీ ఎమ్మెల్యే వి మెహన్ రెడ్డి, మహమ్మద్ తాజొద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, నేహాల్ అహ్మద్, కలిముద్దీన్, లక్ష్మన్, ఇస్మాయిల్ పరామర్శించారు.

## కామారెడ్డి జిల్లా బాన్సువాడ పోచారం భాస్కర్ రెడ్డికి సవాల్ విసిరిన మాజీ జెడ్పీటీసి ద్రోణవల్లి సతీష్

- ఆస్తులు సంపాదించినట్లు రుజువు చేస్తే మండలానికి దారాదత్తం చేస్తా: మాజీ జెడ్పీటీసి ద్రోణవల్లి సతీష్



**బీర్కూర్,డిసెంబర్1(పీసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని అడ్డుపెట్టుకొని ఆస్తులు సంపాదించినట్టు రుజువు చేస్తే బీర్కూర్ మండలానికి దారాదత్తం చేస్తానని మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ అన్నారు. ఆదివారం బీర్కూరు మండలం మల్లాపూర్ గ్రామంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. బీర్కూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభలో డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. బైంసాలో తనతో పాటు కుటుంబ సభ్యులకు కలిపి 39 ఎకరాలు మాత్రమే ఉన్నాయని, 70 ఎకరాల భూములున్నాయని నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు మాత్రమే మొరం, ఇసుక వాడామని, మొరం, ఇసుక మాఫియాలో అక్రమంగా సంపాదించినట్టు రుజువు చేయాలన్నారు. రూ. 4.18 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, బిల్లులు ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. 5 కోట్లు అప్పులు ఉన్నాయని, అప్పుల వివరాలను పాత్రికేయుల ముందు ఉంచారు. రాజకీయాల్లో తాను ఏనాడు డబ్బు ఆశించలేదని, ప్రతి ఎన్నికల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపునకు ఎంతో కృషి చేశానన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి తాను ఏనాడు ద్రోహం చేయలేదని వివరించారు. ఈ సమావేశంలో రాంబాబు, పుల్లెన్ బాబురావు, శ్రీనివాస్, మారుతి, నారాయణ, సాయిలు పాల్గొన్నారు.

## ఇష్టపడి, కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు

- సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్




**కరీంనగర్ జిల్లా ప్రతినిది, డిసెంబర్ 01(పీసీడబ్ల్యు న్యూస్):** ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. కరీంనగర్ జిల్లా గన్నేరు వరం మండలంలోని గుండ్లపల్లికి చెందిన కురుమేల్లి శేఖర్ భార్య ప్రవీణ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి లో ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తుంది. ఆదివారం హన్మండ్ల భాస్కర్ గన్నేరువరం రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బేతేల్లి రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రవీణ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ గృహిణిగా ఉండి ఉపాధ్యాయ ఉద్యోగ సాధించడం అభినందనీయమని అన్నారు. గృహిణిగా ఉండి ఉద్యోగం సాధించాలనుకునే మహిళలు ప్రవీణను ఆదర్శంగా తీసుకోనీ లక్ష్యసాధన కోసం పాటుపడాలని అన్నారు. ఈ రోజులలో ప్రభుత్వ ఉద్యోగం రావడం అంత సులభం కాదని అన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను నేర్పించి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సేవలందించాలని ప్రవీణ కు సూచించారు. రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బేతేల్లి రాజేందర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గుండ పరుశరామ్ గౌడ్ గునుకుల కొండాపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు న్యాలపట్ల శంకర్ గౌడ్ కురుమేల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో విద్యాశాఖ మంత్రి ఉండడా..?

- విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం
- రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరం
- ఫుడ్ పాయిజన్ ఘటనలపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన
- తక్షణమే ఘటనలపై విచారణకు కమిటీ వేయాలి
- గురుకులాల్లో చేరాలంటే భయపడే పరిస్థితి కల్పిస్తున్న కాంగ్రెస్
- కరీంనగర్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్ జిల్లా ప్రతినిది, డిసెంబర్ 01(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని కరీంనగర్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో గత నెలరోజులుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతుంటే ప్రభుత్వంలో చలనంలేదని మండిపడ్డారు. వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని అన్నారు. ఇంత జరుగుతుంటే సీఎం రేవంత్ స్పందిచకపోవడం విడ్డురంగా ఉందన్నారు. తక్షణమే ఘటనలపై విచారణకు కమిటీ వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు గురుకుల పాఠశాలల్లో పర్యటించి విద్యార్థులకు భరోస కల్పించాల్సిన అవసరం ఉందని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.తెలంగాణలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంపై ప్రవీణ్ కుమార్ వ్యగ్యంస్త్రాలు సంధించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్నా విద్యాశాఖమంత్రి లేకపోవడం కాంగ్రెస్ పాలన అసమర్థతకు అద్దంపడుతుందని నిప్పులు చెరిగారు. విద్యార్థుల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కలేదా అని నిలదీశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని విద్యాశాఖమంత్రిని నియమిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు.

# తక్కువ రేటుకే బంగారం ఇస్తానని ఘరణ మోసం

- అధిక వడ్డీ ఆశచూపి రూ. కోట్లలో కుచ్చుటోపీ
- లబోదిబోమంటున్న బాధితులు





**బయ్యారం,డిసెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** తక్కువ రేటుకే బంగారం విక్రయిస్తానని,అధిక వడ్డీ చెల్లిస్తానని పలువురిని నమ్మించిన ఓ యువకుడు జనాల దగ్గర రూ.కోట్లలో వసూలు చేసి పారిపోయాడు. విషయం తెలుసుకున్న బాధితులు లోబో దిభో మంటున్నారు.ఈ సంఘటన బయ్యారం మండలంలో సంతులాల్ పోడు తండాలో జరిగింది.గుగులోత్ మహేష్ మహిళలకు తక్కువ రేటుకే బంగారం విక్రయించి వ్యాపారం చేస్తున్నట్లు నమ్మించాడు.అదే విధంగా కొత్తపేట,గంధంపల్లి,సంతులాల్ పోడు తండా, పలు గ్రామాల్లో ఎక్కువ మంది దగ్గర ఎక్కువ వడ్డీ చెల్లిస్తానని అప్పులు తీసుకున్నాడు. మొదట్లో సక్రమంగా చెల్లించగా, జనాలు నమ్మి మరి కొంత మంది కూడా భారీగా అప్పులు ఇచ్చారు.ఇలా రూ.కోట్లలో వసూలు చేశాడు.మోసపోయామని తెలుసుకున్న బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

## కాంగ్రెస్‌పై కరీంనగర్ బిజెపి “చార్జిషీట్”

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు... అన్ గ్యారంటీ లు
- ప్రజలను మోసం చేశామని విజయోత్సవాలు చేసుకుంటున్నారా.
- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుంది...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు, హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆదివారం రోజున కాంగ్రెస్ పై చార్జిషీట్ విడుదల చేసింది . బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి చార్జి షీట్ విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమకు ద్రోహం చేసిందన్న ఆగ్రహం ప్రజల్లో తీవ్రంగా ఉందన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో లోని హామీలు, ఆరు గ్యారంట ల అమలుపై కాంగ్రెస్ దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని, నేడు ఆరు గ్యారంటీలు అన్ గ్యారెంటీగా మారాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల కోసం గత 11 నెల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని ఆయన సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా మహిళలను మహాలక్ష్మి పథకంతో, రైతు భరోసాతో రైతులను, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదలను, యువ వికాసంతో విద్యార్థిని విద్యార్థులను, చేయుత పథకంతో పెన్షన్ దారులను , ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని , కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజానీకాన్ని దారుణంగా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అంటేనే నయ వంచన, మోసం అనే భావన ఏర్పడింద న్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై వ్యతిరేకతతో ఉంటే విజయోత్సవ సభలు నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను , మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు. చార్జిషీట్ విడుదలకు ముందు జిల్లా సభ్యత్వ నమోదుపై రివ్యూ సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, కన్నబోయిన ఓదెలు జిల్లా అధికార ప్రతి బొంతల కళ్యాణ్ చంద్ర , ఎడమ సత్యనారాయణ రెడ్డి , అలివేలు సమ్మిరెడ్డి , దండు కొమురయ్య, పుప్పాల రఘు, కరివేద మహిపాల్ రెడ్డి, దుబాల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి , వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర నాయకులు బాల మల్లేష్ పోటు ప్రసాద్‌ల అమరత్వం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

**కురవి, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కమ్యూనిస్టు నాయకుల అమరత్వం బడుగు బలహీన వర్గాల ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఐ కొరవి మండల సమితి ఆధ్వర్యానా పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ ల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై విద్యార్థి యువజన రంగాలలో అనేక పోరాటాలకు సారథ్యం వహించి పార్టీ రాష్ట్ర నాయకులుగా ఎదిగి సిపిఐ బలోపేతానికి ఎనలేని కృషిచేసి ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం పార్టీకి తీరని లోటని, వారి ఆలోచన విధానాలను, ఆశయాలను అమలుపరచడానికి కమ్యూనిస్టు శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, తురక రమేష్ కన్నె వెంకన్న,దూది కట్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల, టౌన్ డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు,సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారంఅందించాలనిసూచించారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




**కురవి, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ , కురవి మండల కేంద్రంలోని ఆశ్రమ హై స్కూల్ బాలికలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల్లో చదువుపట్ల ఆసక్తి కలిగేలా బోధన చేపట్టాలని, హాస్టళ్లలో ని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు.ఈ తనిఖీలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## వసతి గృహాలను సందర్శించిన బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్



**చిట్యాల, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని చిట్యాల , మొగుళ్ళ పల్లి మండలాల్లోని మహాత్మ జ్యోతిరావు పూలే, గురుకుల కస్తూరిబా పాఠశాల మరియు ఎస్సీ, బిసి వసతి గృహాలను సందర్శించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు వసతి గృహాలు సమస్యల నిలయలుగా మారినాయి. విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని సరైన సానిటేషన్ లేక దుప్పట్లు లేక చలికి ఇబ్బంది పడుతున్నారు. కెసిఆర్ గారు పాలనలో ఒక వెలుగు వెలిగిన గురుకులాలను. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాడి శ్రీకాంత్, కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ సాధించడంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పాత్ర కీలకం

**• హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్**

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ సాధించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాత్ర కీలకమని, వారి చొరవే కారణమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్ అన్నారు. ఆదివారం కాజీపేట మీడియా పాయింట్ సమావేశంలో మహమ్మద్ అంకుస్ మాట్లాడుతూ.. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాష్ట్ర విభజన చట్టం 2014లో చట్టంలో పొందుపరిచి ఏ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో పనులు ప్రారంభించాలని చట్టం చేశారని, అదేవిధంగా 2009 సంవత్సరంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో రైల్వే మంత్రి మమత బెనర్జీ ఆధ్వర్యంలో కాజీపేటకు రైల్వే వ్యాగన్ మ్యాను ఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ మంజూరు చేశారని, నాడు ఎంపీగా ఉన్న సిరిసిల్ల రాజయ్య, నాటి దేవాదాయ శాఖ మంత్రి చొరవతో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మడికొండ ఎండోమెంట్ భూమిలో 54 ఎకరాలు కేటాయిస్తూ 18 కోట్ల రూపాయలు విడుదల చేశారని, శంకుస్థాపన చేసే క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, తద్వారా వాయిదా పడ్డ శంకుస్థాపనను ఎన్నికలలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి పది సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందంతో రైల్వే పరిశ్రమలను నిర్లక్ష్యం చేశారని నాడు పట్టించుకోని వాళ్ళు నేడు మా ఉద్యమ ఫలితమే అని ప్రకటనలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని ఇలాంటి జిమ్మిక్కుల రాజకీయాలను మానుకోవాలని ప్రాంతీయతత్వం, మతతత్వం, వర్గబేదాలను రెచ్చగొట్టే విధానాలు తో పదవులకు రావడం ప్రజలను తప్పుదోవ పట్టించడం వీరికి వెన్నతో పెట్టిన విద్య అని ఇలాంటి తప్పుడు




ప్రకటనలను మానుకోవాలని టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, మాజీ చీఫ్ విప్, నాయకులను హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పై శ్రద్ధతో చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కాజీపేట రైల్వే పరిశ్రమల అభివృద్ధి, ప్రాంత అభివృద్ధిపై, నియోజకవర్గ అభివృద్ధిపై సుమారు సంవత్సరం కాలంలో ఎన్నో మార్లు కలిసి విన్నవించి వేలకోట్ల అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ చేస్తుంటే జీర్ణించుకోలేని, టిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి, బెంబేలెత్తిపోయి కేవలం వారి పార్టీ అధిష్టానం మెప్పు కోసమే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. కాజీపేట బస్టాండ్ నిర్మించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్, రైల్వే ప్లాట్ఫార్మ్ పెంచాలని, బోడగుట్ట రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, ఫాతిమా నగర్ కాజీపేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయుటకు సహకరించాలని, కాజీపేట మెయిన్ రోడ్డు నుండి డీజిల్ కాలనీ వరకు ఫాతిమా బ్రిడ్జ్ వరకు రైల్వే స్థలంలో చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని కాజీపేట రైల్వే పరంగా నిర్లక్ష్యానికి గురైన అన్ని అంశాలను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పట్టుదలతో రైల్వే జీఎంను, డిఆర్ఎం ను పలుమార్లు కలిసి వినతి పత్రం సమర్పించి గతంలో పిసిసి అధ్యక్షులుగా ఉన్న నాటి పార్లమెంట్ సభ్యులు నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లడం జరిగిందని తెలియజేశారు.పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి పట్టించుకోని నాయకులు 10 నెలల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలను చేస్తున్నారని 130 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో బడుగు బలహీన వర్గాలకు దళితులకు మైనార్టీలకు వెనుకబడ్డ అందరికీ న్యాయం జరుగుతుందని సెక్యులర్ విధానాలతో మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఎన్ని ఆటంకాలు ఎదురైన సెక్యులర్ విధానాలను మరువబోదని అంకుస్ తెలియజేశారు. కాజీపేటలో అన్ని రాజకీయ పార్టీలు ఏకమై ఉద్యమం చేస్తున్న సందర్భంలో నాడు ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండి, చీఫ్ విప్ గా ఉండి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేసి నేడు సన్మానాల పేరుతో జిమ్మిక్కులు చేయడం విడ్డూరంగా ఉందని, ఆశ్చర్యమేస్తుందని అంకుస్ అన్నారు. కాజీపేట పట్టణ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి ఉద్యమకారునిగా చెప్పుకుంటూ కనీసం కాజీపేట బస్టాండ్ నిర్మించాలని ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తరువాత వారి వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, చీఫ్ విప్ గా ఉండి ఒక్కరోజు కూడా కాజీపేట బస్టాండ్ కోసం మాట్లాడకపోవడం ప్రజలు మర్చిపోలేదని, కేవలం ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో ఉద్యమకారునిగా మన ముందుకు వచ్చి రెచ్చగొట్టే విధానాలతో రాజకీయాలు చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్యను అని ఎద్దేవా చేశారు. కేవలం కెసిఆర్, కేటీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్ ల మెప్పు కోసమే ఇలాంటి అబద్ధాల చేయడం చేస్తున్నారని అవి మానుకోవాలని అంకుస్ అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్ తో పాటు 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ – రజాలి, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల ఉపేందర్, శ్రీమతి తమ్మడి మధు మానస, ఇప్ప శ్రీకాంత్, క్రాంతి భరత్, అలీం, బబ్లు, ఇమ్రాన్, మహమ్మద్ అబ్దుల్ షబ్బీర్ (తబు), లక్ష్మణ్ రాకేష్, పాల్గొన్నారు.

# హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

**• దేశ వ్యాప్తంగా బీసీ కుల గణన చేపట్టాలి**

**• బీసీ విద్యార్థి సంఘం కేయు ఇంచార్జి ఆరేగంటి నాగరాజు గౌడ్**

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద హలో బీసీ చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జి అరేగంటి నాగరాజు మాట్లాడుతూ.. బీసీ డిమాండ్ సాధన కోసం డిసెంబర్ 5న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమం ఉంటుందని అదేవిధంగా 6వ,తేది రోజున ఢిల్లీలో అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది అని అన్నారు. బిజెపి పార్టీకి అగ్రవర్ణాల మీద ఉన్న ప్రేమ బీసీల పైన ఎందుకు లేదని అన్నారు. ఈడబ్ల్యూఎస్ తీసుకొచ్చి బీసీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రాకుండా చేసినటువంటి ప్రభుత్వం బిజెపి అని చెప్పి మండిపడ్డారు. కేంద్రంలో బిసి కులగణన వెంటనే చేపట్టి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా



అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు అగ్రవర్ణాలకు అగ్రిమెంట్ గా మారాయని అన్నారు. ప్రతి వారికి ప్రత్యేక శాఖ ఉన్నది కానీ మరి బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయడం లేదో చెప్పాలని, తక్షణమే కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. అదే విధంగా మహిళా బిల్లులో బీసీలకు సబ్ కోటా దక్కాల్సిందే అని అన్నారు. దేశంలో ఏ వర్గానికి లేనివిధంగా రిజర్వేషన్ల విషయంలో బీసీల పైన క్రిమిలేయర్ వాతలు రిజర్వేషన్ కోతలు పెట్టి బీసీలను ఉక్కుపాదంతో అణగదొక్కడం దుర్మార్గమైన చర్యని వెంటనే క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగుల ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. న్యాయమూర్తుల నియమాకాలలో బడుగులకు అన్యాయం జరుగుతుందని న్యాయమూర్తులు నియమా కాలలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు పోవాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్లలో పర్సంటేజ్ పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న బీసీ విద్యార్థులారా, యువకుల్లారా, యువజనుల్లారా, ఉద్యోగుల్లారా మేల్కొండి బీసీ జెండా చేతపట్టు ఢిల్లీ బాటబట్టి బీసీ హక్కుల కోసం కదలిరండి, ఈ బీసీ డిమాండ్ల సాధన కోసం కదలి వచ్చి హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని తెలిసే విధంగా కలిసికట్టుగా పోరాడుదాం అని, యావత్ విద్యార్థి లోకానికి యువజన యువజన లోకానికి ఉద్యోగులకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యునివర్సిటీ రీసర్చ్ స్కాలర్స్ బండి నాగరాజు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, అభిరామ్, బోస్క నాగరాజు, కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుధగాని మధు గౌడ్, వంశి, శ్రీనివాస్, జగదీష్, సన్నీ, మురళీ, రోహిత్, తరుణ్, వెంకటేష్, శ్రీధర్, నితిన్, మహేష్, శివాజీ, మహేందర్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై మతాల కట్టడాలను తొలగించాలని చైతన్య సదస్సు

**కాప్రా, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "రహదారులపై ఆటంకాలు ప్రత్యామ్నాయలు"అనే అంశంపై 1 12 2024 ఉదయం 11 గంటలకు కమలానగర్ రౌండ్ బిల్డింగ్ దగ్గర లైన్స్ క్లబ్ హాలులో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సహకారంతో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిరీష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా గంజి ఈశ్వర లింగం వ్యవస్థాపకులు అమ్మ నేత్ర, అవయవదానం శరీర దానాల ట్రస్ట్ అధ్యక్షులు, స్కైలాబ్ బాబు కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి, టి రమేష్ విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు, జ్యోతి ప్రముఖ రచయిత, కర్రె మల్లేశం సైంటిస్టు, వై సౌమ్య పాల్గొన్నారు. అధ్యక్షులు గిరీష్ మాట్లాడుతూ తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ఆశయాలు లక్ష్యాలు మరియు ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరంగా చెప్పారు. గంజి ఈశ్వర్ లింగం గారు మాట్లాడుతూ రహదారులపై వివిధ మత చిహ్నాలు రోడ్డుకు అడ్డంగా ఉండటం వల్ల అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయని వాటిని సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం అక్కడి నుంచి తరలించాలని దాని కొరకు మతాలతో సంబంధం లేకుండా నిర్వాహకులను పాలకులు ఒప్పించి తొలగించాలని కోరారు. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవత్వం కన్నా మతాలే మిన్నగా కొంతమంది పరిగణిస్తూ వీరంగం చేస్తున్నారని అన్నారు. మతం వ్యక్తిగతంగా ఉన్నంతవరకు ఎటువంటి సమస్యలు రాలేదని, దేవుడిని రోడ్డుమీదికి తీసుకొచ్చిన తర్వాతనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చినట్లయితే మానవత్వం పెంపొందింపజేసి రహదారులకు



అడ్డంగా ఉన్న చిహ్నాలన్నింటిని తొలగించవచ్చునని చెప్పారు. కర్రె మల్లేష్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం ప్రజల చైతన్యం ద్వారానే పరిష్కరించగలమని అన్నారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ మాట్లాడుతూ రహదారులకు అడ్డంగా కొన్నింటిని ఉద్దేశ పూర్వకముగా కొందరు పెడుతున్నారని, చాలావరకు రహదారులు వెడల్పు చేసే సందర్భంగా అవి ఉంటున్నాయని మిగిలిన కట్టడాలను తీసివేస్తున్నారు గాని, ఇటువంటి కట్టడాలు తీయడం లేదని అది సరికాదని అన్నారు. పాలకులు ప్రజలను చైతన్య పరిచి నిర్వాహకులతో మాట్లాడి, ప్రజావసరాల కోసం అటువంటి ఆటంకాలను తొలగించాలని కోరారు. ప్రముఖ రచయిత జ్యోతి మాట్లాడుతూ ఈ విషయం మతపరమైనది కాదని, అలాగే నాస్తిక, ఆస్థిక వాదానికి సంబంధం కాదని అన్నారు. ప్రజల్లో చైతన్య పరచడానికి అందరం ముందుకు రావాలని చెప్పారు. ఇటువంటి వాటి ఫలితంగా చాలా మంది ప్రాణాలు బలికొంటున్నయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఆర్ట్స్ బాధ్యులు ఎం జగ్గరాజు మాట్లాడుతూ మేము దేశవ్యాప్తంగా మహనీయుల జీవితాలపై అనేక ప్రదర్శనలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఈ విషయాన్ని కూడా చైతన్య పరచడం కోసం మేము విస్తృతంగా తీసుకెళ్తామని చెప్పారు. వై సౌమ్య, శ్రీమన్నారాయణ, కోమటి రవి, మన్నే ప్రశాంత్, ఏ ఆర్ వి ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. చివరగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు భవిష్యత్తు ప్రణాళికను వివరించారు. డిసెంబర్ చివరి వారంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వివిధ ప్రజా సంఘాలతో సదస్సును నిర్వహించాలని, జనవరి మాసంలో ఇందిరాపార్క్ దగ్గర ధర్నా నిర్వహించాలని వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి శివరామకృష్ణ, తెలుగు నాడు ప్రసాద్, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, వెంకటేశ్వరరావు, శివన్నారాయణ కంటె సాయన్న, గోవిందరావు, ఎ.ఆర్.వి. ప్రసాద్ , జర్నలిస్ట్ బాలకృష్ణ, మన్నె ప్రశాంత్, చంద్ర శేఖర్ ,నాగరాజు,గడ్డం అనిల్, సందీప్, యాదగిరి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అనాధ పిల్లలకు దుస్తుల పంపిణీ



**రామడుగు,డిసెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బూత్కూరి లక్ష్మణ్ యొక్క అమ్మానాన్న బూత్కూరి దుర్గమ్మ దుర్గయ్య జ్ఞాపకార్థం దేశరాజు పల్లి అనాధ ఆశ్రమంలో పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.

## వీరాంజనేయరెడ్డి సంఘం అధ్యక్షుడుగా పీచు రామకృష్ణారెడ్డి ఎన్నిక





**రామడుగు,డిసెంబర్1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో వీరాంజనేయ రెడ్డి సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పీచు రామకృష్ణారెడ్డి అధ్యక్షులుగా గెలుపొందారు ఉపాధ్యక్షులుగా ముదిగంటి రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి కర్ర విద్యాసాగర్ రెడ్డి, సహాయ కార్యదర్శి చాడ గంగారెడ్డి, కోశాధికారి చాడ దామోదర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఎడవల్లి రాజిరెడ్డి,మిరియాల సత్యనారాయణ రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, చాడ హనుమంత రెడ్డి ఎడవల్లి మహిపాల్ రెడ్డి, దాసరి నారాయణరెడ్డి ఎన్నికైనట్లు రెడ్డి సంఘ సభ్యులు ప్రకటన ద్వారా తెలిపారు వీరిని రెడ్డి సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు.ం

## జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్‌గా కొత్త ప్రకాశ్...



**కరీంనగర్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారము ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లే పెల్లి లక్ష్మయ్య,కాంగ్రెస్ భాద్యులు భూక్య రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, శ్రీరాముల కిషన్ , ఆర్ ప్రభాకర్, పంజల కుమార స్వామి లకు ఈ సంధర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశ్ నియామకంలో పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫివి రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జనార్దన్ గౌడ్, డివి రమణ, శ్రీనివాస్ గౌడ్, విలాస్ రావ్, పర్శరాములు, అభినందలు తెలిపారు.

# ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే..

- **63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ -సయ్యద్ రజాలి**









**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ మ్యాను ఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ సాధించడానికి కాంగ్రెస్ పోరాట ఫలితమే అని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ -సయ్యద్ రజాలి అన్నారు. ఆదివారం కాజీపేట మీడియా పాయింట్ సమావేశంలో కార్పొరేటర్ విజయశ్రీ – రజాలి మాట్లాడుతూ.. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రావడానికి కీలక కారణం మేమే అని ప్రెస్ మీట్ పెట్టి మరి మాట్లాడిన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కి కాజీపేట కాంగ్రెస్ నాయకులు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే డివిజన్ కావాలని 30 సంవత్సరాల నుండి కాజీపేట ప్రజలు, కాజీపేట కవులు, కళాకారులు, మేధావులు, రాజకీయ నాయకులు, యావత్ యువజన సంఘాలు, మా చిన్ననాటి తనం నుంచి ఉద్యమాలు చేస్తూనే ఉన్నామన్నారు. స్వయంగా మేము కూడా ఆ ఉద్యమంలో పాల్గొన్న విషయం చరిత్రలో లిఖితమై ఉందన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా ఏనాడైనా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం, కాజీపేట రైల్వే డివిజన్ కోసం, కాజీపేట క్రూ కంట్రోల్ రైల్వే డ్రైవర్లు అసిస్టెంట్ డ్రైవర్లు గాడ్లు కాజీపేట నుండి విజయవాడకు తరలిపోయిన క్రు కంట్రోల్ ఆఫీస్ కోసం ఎన్నడైనా మీ టిఆర్ఎస్ పార్టీ ఉద్యమంలో పాల్గొన్నారో చెప్పాలన్నారు. ఎన్నడైనా కేంద్రంలో పార్లమెంట్ లో బిఆర్ఎస్ కి సంబంధించిన ఎంపీలు ఈ సమస్యలపై మాట్లాడారా? అంతెందుకు తెలంగాణ రాష్ట్రం కోసం బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మీ ఉద్యమ నాయకుడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారా..? అని ప్రశ్నించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం కాజీపేట రైల్వే డివిజన్ కోసం పోరాడింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆనాడు పార్లమెంట్లో అప్పటి ఎంపీలు ఎనిమల్ల రేవంత్ రెడ్డి, కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం మాట్లాడారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ కి సంబంధించిన ఏ ఒక్క ఎంపీ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం మాట్లాడిన వీడియోలు ఉంటే ప్రజల్లో ఉంచాలని డిమాండ్ చేశారు. మీరు అసెంబ్లీలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం మాట్లాడితే ఏమీ రాదని, ఒక గొప్ప చరిత్ర టిఆర్ఎస్ ది ఏంటిదంటే కాళోజీ కళాక్షేత్రం మేమే కట్టినం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మీ మే తెచ్చినం కాజీపేట రైల్వే డివిజన్ మేమే చేశామని సొంత డబ్బ కొట్టుకుంటున్నారని విమర్శించారు. ప్రజలు మీ బ్రోకర్ మాటలు విని విని విసిగిపోయి మీ పది సంవత్సరాల పరిపాలనను బొందపెట్టి ఇంట్లో కూర్చోబెట్టిన కూడా మీకు ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. ఇంక నయం ఈ దేశానికి స్వాతంత్రం బిఆర్ఎస్ తెచ్చిందని చెప్పలేదని, ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వానికి తెలియజేయండి ప్రభుత్వానికి సహకరించండి ఈ అబద్ధపు మాటలు మానేసుకొండని, ప్రజలు మిమ్మల్ని మీ పాలను అసహ్యించుకునే మిమ్మల్ని అంత చిత్తుగా ఓడించాయన్నారు. ఇంత మంచి ప్రభుత్వం ఇంత మంచి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభివృద్ధిని చూడండి, పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి కూడా చేయని పనులు నయీమ్ నగర్ నాలా, కాజీపేట ఫ్లైఓవర్, కాళోజి కళాక్షేత్రం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే డివిజన్ ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులు ప్రతి గల్లీకి సిసి రోడ్లు, సైడ్ డ్రైన్, నాలుగు దిక్కుల అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదని మండిపడ్డారు. అవసరమైతే ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వండి.. అంతే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని ధ్వజమెత్తారు. అభివృద్ధి అనేది ఎవరు చేస్తున్నారు అనేది ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండి అంకుష్ మాజీ కాంగ్రెస్ కార్పొరేటర్ సుంచు అశోక్ 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్, మేకల ఉపేందర్, ఎండి షబ్బీర్, తాబు భరత్, తమ్మిడి మానస, ఇప్ప శ్రీకాంత్ బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలి

- **ఆర్ అండ్ బిఎస్ఈ కార్యాలయం ముట్టడిస్తాం**
- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**



**రామడుగు,డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని పలు రోడ్ల సమస్యల గురించి పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షానగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్తపెల్లి వరకు R & B PWD రోడ్డు 2.14 కోట్ల రూపాయల తో మంజూరు అయిన ఇంతవరకు కూడా పూర్తి చేయలేదని వారు అన్నారు.రోడ్డు పూర్తి చేయక పోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పలు గ్రామాల ప్రజలు ఆ రోడ్డు మీద పడి ప్రమాదాల బారిన పడ్డారని తెలిపారు,వారి కుటుంబ సభ్యులకు ఎవరు భరోసా కల్పిస్తారని ప్రశ్నించారు.వారి కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వెంటనే రోడ్డు పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలని హెచ్చరించారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరుపున ఈ నెల 3 వ తేదీన SE కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్, కదారి శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెట్టుగుట్టపై పంబారట్టు

- **శరణు ఘోషతో మారు మ్రోగిన మెట్టుగుట్ట**
- **మెట్టుగుట్ట దేవస్థానం చైర్మన్ పైడిపాల రఘు చందర్ ఆధ్వర్యంలో పంబారట్టు**









**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ హరిహరపుత్ర శ్రీ ధర్మశాస్త్ర వారి దేవాలయంలో 30వ మండల పూజ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆరట్టు పూజ శ్రీశ్రీశ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాజీపేటలోని శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం నుండి మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను తీసుకురాగా.., ఆలయ ముఖద్వారం ద్వారం యందు ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్,ఓర్సు యాకయ్య, గొర్రె మహేష్, రాజ్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ఆలయ కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలతో అయ్యప్ప స్వామి వారిని గుట్ట పైకి ఆహ్వానించారు .తదనంతరం పాలగుండంలో అయ్యప్ప స్వామికి పసుపు,గంధం, విభూది,పాలతో,అభిషేకం నిర్వహించి మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి, అయ్యప్ప స్వామికి క్షీరాభిషేకం చేసి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### వాసవి నిత్యన్నదాన భవన్‌లో అన్నదాత మాడిశెట్టి రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో..

వాసవి నిత్యన్నదాన నిర్మాత దాత, అన్నదాత డాక్టర్ మాడిశెట్టి రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి దంపతులు సుమారు 600 మంది అయ్యప్ప స్వాములకు, భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఉడతల శ్రీనివాస్ శర్మ,దేవేందర్ శర్మ అభిలాష్ శర్మ, విష్ణు, ఆలయ కమిటీ పెద్దలు బుర్ర జనార్ధన్ గౌడ్, పిల్లల కుమారస్వామి, బంగారు కుమార్ స్వామి సిరిపురం వెంకటయ్య పిల్లల కుమార్ స్వామి,ఆవాల పురుషోత్తం రెడ్డి,వంగల నలినీకాంత్, దేగల శ్రీధర్ పాము రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు షాక్.. భారీగా పెరిగిన కోడిగుడ్ల ధరలు..

**హైదరాబాద్,డిసెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** సామాన్యులకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. కోడిగుడ్ల ధరలు మరింత పెరిగాయి. దేశవ్యాప్తంగా కోడి గుడ్ల ధరలు విపరీతంగా పెరిగాయి.హెూల్ సేల్ మార్కెట్లలో ధర రూ. 6,50గా NECC ఖరారు చేసింది. దీంతో రిటైల్ మార్కెట్లలో రూ. 7 నుంచి 8 రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది. చలికాలంలో గుడ్డు ధరలు పెరగడం చాలా కామన్.దానికి గల కారణం చలికాల ంలో గుడ్డు వినియోగం పెరుగుతోంది. క్రిస్మస్, న్యూ ఇయర్ కోసం కేకుల తయారీలో కోడి గుడ్లను వాడడం వల్ల రేట్లు పెరిగినట్లుగా తెలుస్తోంది. ముందు ముందు కోడిగుడ్ల ధరలు మరింత పెరగవచ్చని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో సామాన్యులు షాక్ అవుతున్నారు.దీనికి తోడు మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు చాలా కష్టమని ఇప్పటికే చాలా అప్పులు తెచ్చి పెడుతున్నామని మహిళలు ఆరోపిస్తున్నారు

# న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య సత్సంబంధాలతోనే బాధితులకు న్యాయం

- **హనుమకొండలో రెండవ రోజు ఐఏఎల్ రాష్ట్ర మహా సభలు**
- **ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి. ప్రవీణ్ కుమార్**







**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 1 (పిసిడబ్ల్యు న్యూస్):** కోర్టులలో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మధ్య సత్సంబంధాలతోనే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి. ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ లో జరుగుతున్న ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఏఎల్) తెలంగాణ రాష్ట్ర మహాసభలలో రెండవ రోజు 'న్యాయమూర్తులు, న్యాయవాదుల సంబంధాలు – వృత్తిపరమైన నైతిక విలువలు' అన్న అంశంపై జరిగిన సదస్సుకు ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా, జస్టిస్ సి. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కోర్టులలో కొత్తగా ప్రవేశించిన న్యాయ వాదులకు సీనియర్లు మార్గదర్శకం చేయాలన్నారు. చట్టాలపై, కొత్తగా వస్తున్న తీర్పులపై న్యాయవాదులు పట్టు సాధించాలని, విషయ అవగాహన, వాదనా పటిమను పెంపొందించుకోవాలన్నారు. చైతన్య వంతమైన నిపుణత కలిగిన బార్ నుండే ఉత్తమమైన జడ్జీలు పుట్టుకొస్తారని చెప్పారు. వృత్తిలో ఏ విధంగా రాణించాలో సీనియర్ న్యాయవాదుల నుండి జూనియర్ లు నేర్చుకోవాలన్నారు. కోర్టుల గౌరవాన్ని కాపాడే విధంగా న్యాయవాదులు మెదలుకోవాలని, తద్వారా కోర్టులకు వచ్చే బాధితులకు సకాలంలో న్యాయం అందించాలన్నారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ హక్కుల గురించే మాట్లాడుతున్నారని, కానీ బాధ్యతలను గుర్తించడం లేదని అన్నారు. కోర్టులలో కేసుల విషయంలో న్యాయవాదులు వాయిదాలు కోరడం మానాలని, బాధితుల వైపు నిలబడాలని సూచించారు. హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నిర్మలా గీతాంబ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు ఆందోళన కరమని, న్యాయవ్యవస్థ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. న్యాయవాదులు రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో సైనికుల వంటి వారని చెప్పారు. న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య పరస్పర గౌరవ సంబంధాలను కొనసాగించాలన్నారు.ఈ మహాసభలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు, ఏపి రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ సురేష్, ఝూర?ండ్ బార్ కౌన్సిల్ సభ్యులు రషీద్, సీనియర్ న్యాయవాదులు జి. విద్యాసాగర్ రెడ్డి, ఎం. ఆది రెడ్డి, బీమనాథం శ్రీనివాస్, అయిప్సో జాతీయ కార్యదర్శి కేవిఎల్, వరంగల్, జనగామ, ములుగు జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, వై. చంద్ర రుషి, వినయ్ కుమార్, ఐఏఎల్ రాష్ట్ర, జిల్లా నాయకులు క్రిష్ణారావు, జి. వెంకటేశ్వర్లు, మేరుగు సుభాస్, కొత్తపల్లి చిరంజీవి, వలీ ఉల్లా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

### న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలి

న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. మహాస భలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, అందుకు తక్షణమే ప్రొటెక్షన్ యాక్ట్ అమలులోకి తేవాలన్నారు. రూ. 10 లక్షల న్యాయవాదుల ఆరోగ్య భీమా అమలు చేయాలని, ప్రాక్టీసు నిలిపి వేసి రిటైర్డ్ అయిన న్యాయ వాదులకు ఆరు లక్షలు చెల్లించడం తో పాటు నెలకు రూ. 10వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంవత్సరానికి రూ. 15 కోట్ల కార్పస్ ఫండ్ ఇవ్వాలన్నారు.. ఈ సందర్భంగా ఝూర?ండ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు రషీద్ న్యాయవాదుల సంక్షేమానికి ఆ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

